తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# స్కిట్‌కు పూర్వ వైభవం కల్పించుటకు సహకరించండి!

**-జెయన్‌టియుకు అప్పగింతకు అనుమతించండి : బొజ్జ**

శ్రీకాళహస్తి,జనవరి 12 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా 1999లో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శాసనసభ్యుడుగా ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోనే ఏ దేవస్థానం నిర్వహించని రీతిలో దేవాదాయశాఖకు అనుబంధంగా నిరుపేదల కోసం స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసారని అయితే వైకాపా హయాలంలో అది మూత బడిందని పున: ప్రారంభానికి,పూర్వవైభవానికి సహాకరించాలని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సాంకేతిక విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను అభ్యర్థించారు.ఈ కళాశాల ఆర్థిక పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉండటంతో గతంలో తన తండ్రి గోపాలకృష్ణారెడ్డి ఈ కళాశాలను జెయన్‌టియుకు అనుబంధం చేయాలని ప్రతిపాదించారు.తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ ప్రతిపాదన చివరి దశకు వచ్చినపుడు ప్రభుత్వం మారిందని తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నించినట్లు వివరించారు. సుమారు నాలుగు సంవత్సరాల పాటు దేవస్థానం నిధులతో నిర్వహించామని తరువాత ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బతినటంతో మూత పడిందన్నారు.ఈ కళాశాలను అనంతపురం


లోకేష్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

జెయన్‌టియుకు అప్పగించాలని పునఃప్రారంభానికి సహకరించాలని నారా లోకేష్‌ను అభ్యర్థించారు. రాష్ట్రంలోనే దేవాదాయశాఖ ద్వారా నిర్వహిస్తున్న ఏకైక కళాశాల స్కిట్ అని వివరించారు. శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాల నిరుపేదలకు ఉన్నత విద్యకు ఇది ఎంతో సహాయకారిగా ఉంటుందని సుధీర్‌రెడ్డి లోకకేష్‌కు వివరించారు. గోపాలకృష్ణారెడ్డి మానస పుత్రికగా పునః ప్రారంభానికి అవకాశం కల్పించాలని కోరారు.స్పందించిన నారాలోకేష్ భరోసా ఇస్తూ యువగళం పాదయాత్రలో తనకు ఈ కళాశాల గురించి విన్నపాలు వచ్చాయని ఈ విద్యాసంవత్సరమే స్కిట్ కళాశాలను ప్రారంభించటానికి చర్యలు తీసుకుంటామని వివరించినట్లు తెలిపారు.

# ఏపీ రాష్ట్రాన్ని గ్రీన్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దుతాం

**- కాలుష్య రహిత ఇంధన వాడకం ప్రోత్సహిద్ధాం**
**- ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు**



పైపులైన్ ద్వారా డొమెస్టిక్ గ్యాస్ అందించే కార్యక్రమంలో సిఎం చంద్రబాబు


సమావేశంలో ప్రసంగిస్తున్న సిఎం

తిరుపతి కలెక్టరేట్, జనవరి 12 ప్రభాతవార్త : ఏపీ రాష్ట్రాన్ని క్లీన్ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా దిద్దుతామని కాలుష్య రహిత ఇంధన వాడకం ప్రోత్సహిద్ధామని రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా అందేలా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక తిరుపతి హోటల్ తాజ్‌లో ఏజీ అండ్ పి ప్రథమ-థింక్ గ్యాస్ వారిచే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ముందుగా సీఎన్జీ వాహనాల ర్యాలీని జెండా ఊపి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం జపనీస్ పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యారు. అనంతరం ఏజీ ఎంపీ అండ్ పీ ప్రథమ్-థింక్ గ్యాస్ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇంధన రంగంలో దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ సంస్థల్లో ఒకటైన ఏపీ అండ్ పి మరింతగా తమ వాణిజ్య కార్యకలాపాలను విస్తరిస్తున్నందున ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. తాను తిరుచానూరులో ఏజీ అండ్ పి ప్రథం-థింక్ గ్యాస్ వారి ద్వారా డైరెక్ట్ పైపులైన్ ద్వారా గ్యాస్ అందించే కార్యక్రమం శ్రీకారం చుట్టి వారితో మాట్లాడానని అన్నారు.తిరుపతి నుంచి మంచి నూతన సీఎన్జీ, పీఎన్జీ ప్రాజెక్టులను ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్యూయల్ ఎనర్జీలో మార్పులు వస్తున్నాయని, ఒకప్పుడు పొయ్యిలో వంటను చేసుకునే వాళ్లమని, మన రాష్ట్రంలో 1995-96 ఎల్‌పీజీ కనెక్షన్లు మంజూరు చేశాము, ఇపుడు ప్రతి బీపీఎల్ కార్డు కుటుంబానికి దీపం-2 కింద మూడు ఉచిత సిలిండర్లు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం ఏజీ అండ్‌పీ కంపెనీ గొప్పతనాన్ని కొనియాడి వారి శుభాకాంక్షలు తెలిపారు. 2014-19లో భాగ్యనగర్ గ్యాస్ గోదావరి గ్యాస్ , మెగా గ్యాస్ ఇండియన్ అయిల్ కార్పొరేషన్ ఏజీ అండ్ పీ కంపెనీలకు 99 లక్షల కుటుంబాల కనెక్షన్లను మంజూరు చేయడం కోసం 11.120 కోట్ల పెట్టుబడితో అనుమతులు 8 శాతం న్యాచురల్ గ్యాస్ ట్యాక్సె పణితో ఇచ్చామని తర్వాత గత ఐదు సంవత్సరాలలో వీటిని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం ట్యాక్స్ 24 శాతం చేయడంతో ఈ సంస్థలు తమ కార్యక్రమాలు ఆపి ఇతర రాష్ట్రాలకు వెళ్ళారని తిరిగి మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 5 శాతం తగ్గించడం జరిగిందన్నారు. కొన్ని నెలల ముందు శ్రీ సిటీలో గ్యాస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ యూనిట్ ప్రారంభించామని గత ఐదు నెలలో ఈ కంపెనీ 51 కంపెనీలతో సంబంధాలు ఏర్పరుచుకున్నదని ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నదని అభినందించారు. మన ప్రభుత్వం పెట్టుబడిదారులకు మంచి స్నేహ పూర్వక వాతావరణం ఉంటుందని, పెట్టుబడుదారులు ముందుకు రావాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

# ఎల్.పి.జి పైప్ లైన్ ప్రారంభించిన సిఎం

**-రాష్ట్రంలో మొదటిసారిగా తిరుచానూరు లాంచనంగా ప్రారంభం**


పైపులైన్ ద్వారా డొమెస్టిక్ గ్యాస్ కనెక్షన్‌ను వినియోగదారులకు అందిస్తున్న సిఎం

తిరుచానూరు, జనవరి 12 ప్రభాత వార్త: ఏజిపి ప్రథమ్ ప్రైవేట్ సంస్థ పైప్ లైన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి అందించనున్న ఎల్.పి.జి గ్యాస్‌ను రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తిరుచానూరులో లాంచనంగా ప్రారంభించారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో సుమారు రెండు వేల ఇల్లకు మొదట పైలట్ ప్రాజెక్టులో భాగంగా చంద్రగిరి నియోజకవర్గం తిరుచానూరులో మొదటిసారిగా శ్రీకారం చుట్టారు. ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వినయోగదారులతో సరదాగా గడుపతూ తానే స్టవ్ వెలిగించి టీ పెట్టి వినియోగదారిని అందించడంతో వారి కుటుంబ సభ్యులు బావోద్వేగానికి గురి అయినారు. అనంతరం సిలెండర్ మరియు పైప్‌లైన్ మధ్య విత్యాసాలను అధికారుల ద్వారా తెలుసుకుని వినియోగదారునికి వివరించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోనే తిరుచానూరు పంచాయతీలో మొదటి కనెక్షన్ ఇవ్వడంతో పాటు ముఖ్యమంత్రి తమ గ్రామానికి రావడంతో తిరుచానూరు టిడిపి శ్రేణులలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఏపీ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంఫ్ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఆర్ అండ్ బి మినిస్టర్ బీసీ జనార్ధన్‌రెడ్డి, చంద్రగిరి, తిరుపతి, నగరి, శ్రీ కాళహస్తి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరని శ్రీనివాసులు, గాలి భాను ప్రకాష్, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జేసీ శుభం బన్సల్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సోకులు సరే.. ఆక్రమణల మాటేమిటి ?

**- జిఎన్‌టి రోడ్డుపై ఆక్రమణలు తొలగించరా!**


డివైదర్లపై మొక్కలు పెడుతున్న దృశ్యం - పక్షుల హోర్డింగులు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

సూళ్లూరుపేట, జనవరి 12 ప్రభాతవార్త : ఈ నెల 18, 19, 20 తేదీల్లో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను పురస్కరించుకొని సూళ్లూరుపేట పట్టణానికి సోకులు చేస్తున్నారు. పట్టణానికి వచ్చే పర్యాటకులను ఆకర్షించేందుకు పక్షులకు సంబంధించి హోర్డింగులను, జిఎన్‌టి రోడ్డు డివైదర్ల మధ్యలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఖరీదైన మొక్కలు పెట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ అసలు చేయాల్సిన పని విస్మరించినట్టున్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా జిఎన్‌టి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను క్రమబద్ధీకరించాలని, ఇందుకు సంబంధించి పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో వ్యవహరించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే డివైదర్ మధ్యలో మొక్కలు పెట్టాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాలను తుచతప్పకుండా అమలు చేయడంలో భాగంగా డివైదర్లపై మొక్కలు పెడుతున్నారు గాని ఆక్రమణల తొలగింపు ఊసే కనిపించడం లేదు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగిస్తేనే పట్టణానికి నూతనంగా సొబగులు తీసుకొచ్చేందుకు వీలవుతుందని పలువురు చెప్తున్నారు. ఇందుకు విరుద్ధంగానే అధికారులు తుతుమంత్రంగా చర్యలు చేపడుతున్నారే గాని అసలు విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆక్రమణలు తొలగిస్తే గాని సూళ్లూరుపేట పట్టణ అభివృద్ధితో పాటు ఫ్లెమింగో ఫెస్టివల్‌కి నిండుదనం చేకూరుతుంది అనడంలో అతిశయోక్తి లేదు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం


ముఖ్యమంత్రికి స్వాగత దృశ్యమాలిక

రేణిగుంట జనవరి 12 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రేణిగుంట విమానాశ్రయంలో ఆదివారం ఘన స్వాగతం లభించింది. తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు, డీఐజీ షిమోషిబాజ్పాయ్,చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఇంచార్జి జిల్లా ఎస్పీ మణికంఠ ఛందోలు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ చైర్మన్ సాదాశివం, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్,గంగాధర్ నెల్లూరు, ఎమ్మెల్యే డాక్టర్ థామస్, సూళ్లూరుపేట ఆర్డీఓ ఆర్డీఓ కిరణ్మయి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద, జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి కోట వినుత, బాలసుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు హరి ప్రసాద్, తుడా మాజీ చైర్మన్ నరసింహా యాదవ్,సి.ఆర్.రాజన్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి, తెలుగుదేశం, బిజెపి,జనసేన పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్య మంత్రితో పాటు రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ ఉన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుపతికి రోడ్డు మార్గాన బయలుదేరారు.




# ఎస్పీ మణికంఠకు...ముచ్చటగా మూడు పదవులు

**-చిత్తూరు ఎస్పీతో బాటు అదనంగా తిరుపతి ఎస్పీ,టిటిడి సివిఎస్‌ఓ -2017 తరువాత మళ్ళీ తాజాగా ఎస్పీకి దక్కిన అవకాశం**



ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల:

చిత్తూరుజిల్లా ఎస్పీ విఎన్ మణికంఠ చందోలు ముచ్చటగా మూడుపదవుల్లో రాణించాల్సిన అవసరం వచ్చింది. ఆయన యువకుడు, ఐపిఎస్ అధికారిగా అందరితో కలసిపోయి సమన్వయంతో పనిచేసే తత్వం ఉండటంతో తక్కువ కాలంలోనే పేరుతెచ్చుకున్నాడు. 2018 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఈయన గత ఏడాది ఏప్రిల్‌లో ఎన్నికల సమయంలో చిత్తూరుజిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. చిత్తూరుజిల్లాలో రాజకీయంగా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడంతో కూటమి ప్రభుత్వం ఆయనను అలాగే కొనసాగిస్తోంది.పైగా ఆయన పనితీరు, అన్నివర్గాలను, అన్నిశాఖల అధికారులతో సమన్వయ ంగా మెలగుతూ శాంతిభద్రతల పరిరక్షణపై పట్టుసాధించారు. పదినెలల కాలంలోనే ఆయన తన పనితీరుతో ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ సమయంలో తిరుపతిలో జరిగిన పరిణామాలతో నిన్ననే తిరుపతి జిల్లా ఎస్పీగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఆదివారం తాజాగా టిటిడి సివిఎస్‌ఓగా కూడా అదనపు బాధ్యతలు చేపట్టే అవకాశం కలిగింది. డిజిపి ద్వారకా తిరుమలరావునుండి ఉత్తర్వులు వెలువడటంతో చందోలు ఒకేసారి రెండు కీలక స్థానాల్లో అదనపు బాధ్యతలను చేపట్టడం విశేషం. 2014లో చిత్తూరు ఎస్పీగా ఉన్న ఘట్టమనేని శ్రీనివాస్, ఆతరువాత 2017లో చిత్తూరుజిల్లా ఎస్పీ ఎస్వి రాజశేఖరబాబుకు వీరిద్దరికీ మాత్రమే టిటిడి ఇన్‌ఛార్జి సివిఎస్‌ఓగా అదనపు బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఆ ఘనత చందోలుకు దక్కింది. ఇన్‌చార్జి సివిఎస్‌ఓగా అదనపు బాధ్యతలు చేపట్టడంతో ఆయనను టిటిడి విజిలెన్స్ అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# సుబ్బరాయుడు ప్రజా అధికారి

**-బదిలీని నిలుపుదల చేయాలని తిరుపతి వాసుల పోస్టర్లు**

ప్రభాతవార్త-తిరుపతి:




ఇష్టంగా తిరుపతి నగరంలో బాధ్యతలు నిర్వహించాలని, ప్రజలకు చేరువకావాలని తిరుపతి ఎస్పీగా వచ్చిన లంకెల సుబ్బరాయుడు ప్రజల అధికారిగా పేరు తెచ్చుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తెలంగాణా కేడర్‌నుండి ఇక్కడకు వచ్చిన ఆయన తక్కువ కాలంలోనే అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడం, గంజాయి అక్రమరవాణా, విక్రయాలపై కఠినంగా వ్యవహరించారు. తిరపతి జిల్లాకు ఎస్పీగా ఆయన తక్కువకాలంలోనే శాంతిభద్రతలు, నేరాల నియంత్రణలో ప్రత్యేకత చాటుకున్నారు. క్రిందిస్థాయి పోలీసు అధికారులు, సిబ్బందితో సహా ప్రజలతో సన్నిహితంగా వ్యవహరిం చారు. ఇటీవల తిరుపతిలో జరిగిన ఘటనతో పరిణామాలతో ఆయన బదిలీ అనివార్యమైంది. మహిళల రక్షణకు,భద్రతకు ప్రత్యేకంగా నిఘా ఉంచారు. చిన్నఘటన జరిగినా ఆయన స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షిస్తారు. అలాంటి మంచి అధికారిని ఎస్పీ సుబ్బ రాయుడు బదిలీని నిలుపుదల చేయాలని, దీనిపై ప్రభుత్వం, సిఎం చంద్రబాబు నాయుడు కూడా ప్రజాభిప్రాయానికి సానుకూలంగా ఉంటారని, మళ్ళీ ఎస్పీగా సుబ్బ రాయుడును కొనసాగిస్తారని విజ్ఞప్తి చేస్తూ తిరుపతిలో అనేక కూడళ్ళలో పోస్టర్లు, ఫ్లెక్సీలు వేశారు. తిరుపతివాసులకు మంచి ఎస్పీ అధికారిగా ఉండటం అవసరమని కోరుతున్నారు.

# నాడు మిస్ ఇండియా ఐకానిక్ దివా 2023

**నేడు మిస్ గ్లోబల్ ఏసియా 2025**



చంద్రగిరి, జనవరి 12 ప్రభాతవార్త: నాడు మిస్ ఇండియా ఐకానిక్ దివా 2023 విజేతగా నిలిచిన భావన రెడ్డి చిన్నతంబు తన విజయ పరంపరను కొనసాగిస్తూ మిస్ గ్లోబల్ ఏసియా 2025 విన్నర్‌గా నిలిచారు. నిక్సన్ సిమ్ అండ్ లియో రేనాల్డ్ వారి ప్రపంచ అందాల పోటీలు నవరి 9న మలేషియాలోని కౌలాలంపూర్‌లో నిర్వహించారు. ఈ పోటీల కోసం 40 దేశాల నుండి ఎంపికైన యువతులకు ఇండియా తరపున చంద్రగిరికి చెందిన ప్రముఖ రియల్టర్ సి.గోపికృష్ణ, లక్ష్మి దంపతుల కుమార్తె భావన రెడ్డి ఎంపికయ్యారు. జనవరి 5 నుండి నిక్సన్ సిమ్ అండ్ లియో రేనాల్డ్ నిర్వహించిన పోటీలలో అన్ని రౌండ్లను అధిగమించి 9న జరిగిన చివరి రౌండ్‌లో ఆహుతుల హర్షధ్వానాలు మిన్నంటుతుండగా మిస్ గ్లోబల్ ఏసియా 2025 విజేతగా ఇండియాను ప్రకటించారు. దీంతో ఒక్కసారిగా యావత్ భారతదేశం గర్వంతో ఉప్పొంగిన సంతోషాలను వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం చంద్రగిరి చేరుకున్న ఆమెకు పట్టణ ప్రజలు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తూ బ్యాండుభాజాలు, భాణా సంఛాపేళుళ్ళ నడుమ జరిగిన భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అట్టహాసంగా స్వగృహానికి చేరుకున్న ఆమెను స్వాగత సత్కారాలతో ముంచెత్తారు.

# వడ్డీకాసులవాని కానుకలకే కన్నం -బంగారు బిస్కెట్ చోరీ

తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి: వడ్డీకాసుల వెంకన్న కానుకలు లెక్కించే పరకామణిలో సేవచేసుకునే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వి.పెంచలయ్య 100గ్రాముల బంగారుబిస్కెట్‌ను చోరీ చేశాడు. ఈ ఉదంతంపై ఆదివారం పోలీసులకు ఫిర్యాదు అందడంతో వెలుగుచూసింది. ఏమాత్రం భయం లేకుండా ఆ బిస్కెట్‌ను పరకామణికి నగదు తరలించే ఖాళీట్రాలీలోనే పెట్టుకుని రావడం ఆ ఉద్యోగి దొంగతనాన్ని పసిగట్టిన సిసికెమెరాల ఆధారంగా విజిలెన్స్ వ్యూహంతో పట్టుబడ్డాడు. భక్తులు హుండీకి సమర్పించే కానుకలను ఆలయంలోపల నుండి వెలుపల ఉన్న పరకామణి భవనంకు తరలిస్తారు. అక్కడ నోట్లను, చిల్లరనాణేలను, విదేశీ కరెన్సీని, బంగారు, వెండి ఆభరణాలను వేరుచేసే సమయంలో 100గ్రాముల బంగారు బిస్కెట్‌ను దొంగతనం చేసి ట్రాలీలో దాచేయడంతో పట్టుబడ్డాడు.



## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ధనంజయరెడ్డి

**కేవీబీ పురం, జనవరి 12 ప్రభాతవార్త:**

వైసీపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడిగా కేవీబీ పురం మండలం, ఆరె గ్రామానికి చెందిన సీనియర్ నేత ధనంజయరెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం ప్రకటన చేసింది. కేవీబీ పురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా, సర్పంచ్‌గా, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీలు పని చేశారని తెలిపారు. 2020 నుంచి 2024 వరకు వైసీపీలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. తనకి పదవి దక్కడంలో కృషి చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, సత్యవేడు సమన్వయ కర్త రాజేష్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**-వైసీపీ జిల్లా క్రియాశీలక సభ్యుడిగా లాల్ బాబుయాదవ్**

కేవీబీపురం మండలం, రాజుల కండ్రిగ గ్రామానికి చెందిన పాడి లాల్ బాబు యాదవ్‌ను పార్టీ జిల్లా క్రియాశీలక కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఒక ప్రకటన విడుదల చేసింది. తనకు ఈ పదవి అందించిన పార్టీ అధిష్టానంకి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, సత్యవేడు సమన్వయకర్త నూకతోటి రాజేష్‌తో పాటు మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్యలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కోడిపందేలు, జూదాలు ఆడితే కఠిన చర్యలు : ఎస్ఐ

**కేవీబీ పురం, జనవరి 11 ప్రభాతవార్త:**



తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పుత్తూరు డీఎస్పీ పర్యవేక్షణలో కేవీబీ పురం ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో కేవీబీ పురం మండలంలో సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు, పేకాట, ఇతర జూదాలు ఆడే వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై నిఘా పెట్టాలని తెలిపారు.

## మా డీకేటీ భూముల ఆచూకి చూపండి

**- మహారాజపురం వాసుల వేడుకోలు**

**విజయపురం, జనవరి 12 ప్రభాతవార్త:**



మా డీకేటీ భూముల ఆచూకి చూపాలని మండలంలోని మహారాజపురం ఆది ఆంధ్రవాడ వాసులు రెవెన్యూ అధికారులను వేడుకుంటున్నారు. గ్రావెల్ క్వారీలకు వెంటనే స్పందించే అధికారులు మాకిచ్చిన డీకేటీ పట్టాలకు సంవత్సరాల తరబడి భూములు ఎందుకు చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారుల నిర్మాణం నిమిత్తం సర్వే నెం.1/పీలో అనుమతి తీసుకుని మాకిచ్చిన డీకేటీ భూములు తవ్వేస్తున్నారని, మాకు డీకేటీ భూములు సర్వే చేసి భూములు చూపే వరకు గ్రావెల్‌క్వారీని నిలుపుదల చేయాలని కోరుతున్నారు. తమిళనాడు నుంచి పిడికెడు మట్టి తేలేమని, వాళ్ళకు వనరులు ఉన్నా అభివృద్ధి పేరుతో మన మట్టిని తమిళ నాడుకు తరలిస్తున్నామని వాపోయారు. మండల స్థాయిలో తహసీల్దార్ కోరితే గ్రావెల్ నాకు సంబంధం లేదంటున్నారని, మేము ఎవరి సంప్రదించాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రావెల్ తవ్వే వారిని సంప్రదించి సమస్యను వివరించినా వారు పట్టించుకోకుండా మరిన్ని యంత్రాలను దిగుమతి చేస్తున్నారని, మా గోడు పట్టించుకునేవారు కరువయ్యారని వాపోతున్నారు.

## సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

**నారాయణవనం , జనవరి 12 ప్రభాతవార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం సాయంత్రం తిరుపతి విమానాశ్రయానికి వచ్చారు. ఈ సందర్భంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సిఎం చంద్రబాబుని విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. ఆయనతో పాటు జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి పట్టణ అధ్యక్షుడికి పితృవియోగం

**రేణిగుంట జనవరి 12 ప్రభాతవార్త :**



వైసీపీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ తండ్రి గురవయ్య ఆదివారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సందర్శించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో ఏర్పేడు మండల వైసీపీ అధ్యక్షుడు కూనాటి రమణ యాదవ్, ఏర్పేడు మాజీ ఎంపీటీసీ మస్తాన్, వైసిపి నేత జాన్ బాబు, ప్రముఖ వైద్యులు జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## గీతాశ్రమంలో ఘనంగా యువజన దినోత్సవం.

**రేణిగుంట,జనవరి 12 ప్రభాతవార్త :**



రేణిగుంట ఎల్లమండ్యం చిన్మయ గీతాశ్రమంలో స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం జాతీయ యువజన దినోత్సవం వేడుకలు వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ తేజోవతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత జాతిని మేల్కొలపడానికి వివేకానందుని కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పవిత్రానందమయి, బిజెపి రైతు మోర్చా నాయకులు లింగారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, కుమార్ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా ఆషా కార్యాలయంలో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరలను గుర్తించడం శుభపరిణామం

**రేణిగుంట జనవరి 12 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులస్తులను గుర్తించి వడ్డెర కుల ఆరాధ్యుడు వడ్డెర ఓబన్న జయంతిని రాష్ట్రవ్యాప్తంగా జరుపు కోవడానికి అధికారికంగా ప్రకటించడం శుభ పరిణామం అని రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ల మురళి అన్నారు. రేణిగుంట పట్టణంలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఓబన్న స్వాతంత్రం కోసం చేసిన సేవలను గుర్తించడం సంతోషకరమన్నారు. ఆయన జయంతిని రాష్ట్రవ్యాప్తంగా జరుపుకున్నామన్నారు. ఆయన జయంతి ఉత్సవం రాష్ట్ర మంత్రి సవిత చేతుల మీదుగా నిర్వహించడం తమకు గర్వంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయన జయంతిని జరుపుకోవడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సంక్షేమ శాఖ మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు మదనమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవళ్ళ రమణ, ఉపాధ్యక్షులు నాగరాజు, రాయలసీమ అధ్యక్షులు దేవళ్ళ శ్రీనివాసులు, రాయలసీమ కార్యదర్శి దేవళ్ళ సాంబ, బాలు, కృష్ణ ప్రసాద్, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జలతో నారా లోకేష్ ఆత్మీయ పలకరింపు

**రేణిగుంట జనవరి 12 ప్రభాతవార్త :**



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. తిరుపతి జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఐటీ మంత్రి నారా లోకేష్ కౌగిలిం చుకొని ఆత్మీయంగా కరచాలని చేస్తూ పలకరించారు. కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి రోడ్డు మార్గంలో తిరుపతి వైపు బయలుదేరి వెళ్లారు.

## "భోగి"మంటల ఉత్సాహం

**తిరుపతి, జనవరి 12ప్రభాతవార్త:**

తాతానగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భోగి పండుగను సంతోషంగా జరుపుకున్నారు. సోమవారం వేకువజామున కూడలిలో యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున భోగి మంటలు వేసి భోగేశ్వరునికి వేడుకున్నారు.

## తెదేపా కార్యాలయంలో వివేకానందునికి నివాళులు



**శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త :** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని శ్రీకాళహస్తిలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి, పట్టణ తెదేపా అధ్యక్షుడు విజయకుమార్ నాయుడుల ఆధ్వర్యంలో యువతకు మార్గదర్శి, భారతదేశ ఖ్యాతిని నలుమూలలా విస్తరింపచేసినస్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకుని వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మల్లీశ్వరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి

**శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త :**



విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం భారతదేశానికి హైందవధర్మాన్ని, సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పిన స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో విశ్వహిందూ పరిషత్ నేతృత్వంలో స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారతీయ హైందవ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని, లేవంటి..మేల్కొనండి గమ్యం చేరేవరకు విశ్రమించకండి అంటూ యువజనుల్లో సరికొత్త ఆలోచనలను కలిగించారు.విశ్వహిందూపరిషత్ , బిజెపి ఆధ్వర్యయంలో పట్టణంలో అతిత్వరలోనే 'ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని' పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్, భజరంగ్‌దళ్, అఖిల భారత విద్యార్థి పరిషత్ సభ్యులు, జిల్లా కార్యర్శి, అంసెంబ్లీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, బిజెపి నేతలు ఎస్వీరమణ, కూనాటి సురేష్, సొట్ట సుకుమార్, కుప్పా ప్రసాద్, జివిఅమర్నాద్, మోహన్, హరీష్‌రెడ్డి, పుణ్యం డిల్లీకుమార్, వెంకటసుబ్బయ్య, చందు, రవితేజ, చంద్రయ్య, సూరబిందు కుమార్, సింగమాలకుమార్, శ్రీనివాస్, గిరిధర్‌సాయి, నానిపాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు మంత్రి సంక్రాంతి శుభాకాంక్షలు

**తిరుపతి కలెక్టరేట్, జనవరి 12 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రజలందరికి రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఒక రోజు తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతి వచ్చిన ఆయన మాట్లాడుతూ ధాన్యరాశులు ఇంటికి తరలివచ్చే వేళ జరుకునే ఈ పండుగ అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని మంత్రి కోరారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే తమ అధినేత ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తిరుపతి విద్య, జనవరి 12 ప్రభాతవార్త :** తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో 2001-04 సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆదివారం కళాశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ దేశ, విదేశాలు, రాష్ట్ర జిల్లా నుంచి వచ్చారు. కళాశాల యాజమాన్యాన్ని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి వారి తీపి గుర్తులను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రస్తుత ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి, కామర్స్ అసోసియేషన్‌ఉపాధ్యక్షులుభాష, లెక్చరర్‌వెంకటరత్నం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గెస్ట్ టీజీటీ ఇంగ్లీషు పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి విద్య, జనవరి 12 ప్రభాతవార్త :**

తిరుపతి జూ పార్క్ రోడ్డులోని మహాత్మా జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు నందు గెస్ట్ టీజీటీ ఇంగ్లీషు పోస్టునకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కె. రెస్మ తెలిపారు. ఈ మేరకు రెస్మ మీడియాతో మాట్లాడారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఏదైనా డిగ్రీతో పాటు బీఎడ్‌లో ఇంగ్లీషు మెథడాలజీ ఉండాలి. ఇంగ్లీషు మీడియంలో చదవిన బోధన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 20వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9000783185 సెల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఎస్వీయూలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**తిరుపతి విద్య, జనవరి 12 ప్రభాతవార్త :**



ఎస్వీయూలోని అన్నమయ్య భవన్‌లో స్వామి వివేకానంద 162వ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. కల్చరల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ హరికృష్ణ నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మురళీధర్, రమేష్ బాబు, సరిత, గణేష్, రాంబాబు, కల్యాణ్, ప్రకాష్, సుధాకర్, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఆరుద్ర అభిషేకాలు

**శ్రీకాళహస్తి,జనవరి 12 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో అరుద్ర సందర్భంగా సోమవారం స్వామి వారికి వేడినీళ్ళ అభిషేకం నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి ఆదేశాలతో అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. స్వామి వారికి సోమవారం ప్రత్యేకం, అలాంటిది జన్మదినం సోమవారం రావటం ప్రత్యేకంగా మారింది. సాధారణంగా అరుద్ర అంటే స్వామి మూల విరాట్టుకు ఎదురుగా ఉద్దిపిండి లింగం తయారు చేసి వేకువ జామున సూర్యోదయానికి ముందు ప్రత్యేకంగా నేతితో అభిషేకాలు చేయటం ఆనవాయితి. స్వామి వారికి ఉద్దిపిండి అభిషేకం తరువాత నటరాజస్వామికి షోడసాభిషేకాలతో పాటు గ్రామోత్సవం నిర్వహించబడుతుందన్నారు. తరువాత గౌరమ్మ గ్రామోత్సవం నిర్వహించబడుతుందని ఇఓ తెలిపారు. సాయంత్రం అరికట్ల ఉత్సవం నిర్వహించబడుతుందన్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేపట్టారు. కాగా ఈ నెల 15న గిరి ప్రదక్షిణం నిర్వహించుటకు ఏర్పాట్లు చేపట్టారు. ఈ సమావేశంలో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ప్రదానార్చకులు సంబంధం గురుకుల్,కరుణాకర్ గురుకుల్, ఇఇ మురళీధర్‌రెడ్డి,ఎఇఓ లోకేస్‌రెడ్డి, సిఎస్ఓ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి బస్టాండును తనిఖీ చేసిన డిపిటిఓ

**శ్రీకాళహస్తి,జనవరి 12 ప్రభాతవార్త :**



తిరుపతి డిపిటిఓ నరసింహులు ఆదివారం శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోను ఆకస్మికంగా తనిఖీ చేసారు. సంక్రాంతి సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలకు ట్రాఫిక్‌ను సమీక్షించారు. అలాగే దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు వెళ్ళే వారి కోసం బస్సుల అవసరాలను పరిశీలించారు.శ్రీకాళహస్తి నుంచి దూర ప్రాంతాలు, తిరుపతి, తిరుమలకు వెళుతున్న బస్సుల కండిషన్, శుభ్రతను మరింత మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా మెట్రోబస్సులకు సంబంధించి డిపిటిఓ పలు సూచనలు చేసారు.ఈ బస్సులు సుమారు 20 సంవత్సరాలుగా నడుస్తున్నట్లు ఫిర్యాదులున్నాయి. అయితే నివారించదగ్గ ప్రమాదానికి కారణమైన డ్రైవర్ కె.జి.స్వామిని విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. పలువురు ప్రయాణీకులు శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోలో భద్రతకు సంబంధించి వివరించారు.

## రోడ్ల పైనే ఇసుక మేటలు మట్టి దిబ్బలు!

**పాకాల, జనవరి 12 ప్రభాతవార్త:**

పాకాల మండలం మీదుగా తిరుపతి చిత్తూరు నేషనల్ హైవే 140 ఆరు లైన్ల రహదారి లోని రోడ్లకు ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్డు వెంబడి కొన్నిచోట్ల మొన్నటి వర్షానికి ఇసుక మేటలు పేరుకొని అలాగే కొన్ని చోట్ల మట్టి దిబ్బలు చెత్త చెదారం పేరుకొని పోయి వున్నా తమకేమీ పట్టనట్టుగా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఎన్ హెచ్ 140 రోడ్డు సిబ్బంది. వాహనదారులు బ్రేక్ వేసినపుడు జారి పడి పెద్ద పెద్ద యాక్సిడెంట్లకు ఇసుక కారణం అవుతున్నా ఎన్ హెచ్ అధికారులు మాత్రం సర్వీస్ రోడ్లపై దృష్టి సారించకపోవడం బాధాకరమని వాహనదారులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు పరిస్థితిని గమనించి ఎప్పటి కప్పుడు సర్వీస్ రోడ్లు క్లీన్ చేయాలి అని ఈ రోడ్డుపై టోల్ రుసుము చెల్లించి ప్రయాణం చేసే వాహనదారులు కోరుతున్నారు..

## ఎమ్మెల్యేకి సంక్రాంతి సన్మానం

**కేవీబీ పురం, జనవరి 12 ప్రభాతవార్త:**



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి కేవీబీ పురం టీడీపీ మండల నేతలు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సుధీర్‌రెడ్డి నివాసంలో వారు మర్యాద పూర్వకంగా కలసి ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందించి, శాలువతో సత్కరించి ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తనతండ్రికి ముఖ్య అనుచరులు అయిన టీడీపీ కేవీబీపురం అధ్యక్షుడు రామాంజులనాయుడు, రైతు విభాగ నేత గోపినాథ్‌రెడ్డిలను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరిస్తూ స్వీట్లు పంచి పెట్టారు. అవసరం సురేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాయపేడు, సర్పంచ్ పన్నూరు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : గంజి మాధవయ్య



**పుత్తూరు, జనవరి 12 ప్రభాతవార్త :** గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య తెలిపారు. ఆదివారం రూరల్ మండలం తొరూరు గ్రామ పంచాయతీ పైడిపల్లిలో ఉపాధి హామీ నిధులు రూ.2.30 లక్షల అంచనా వ్యయంతో రైతు జ్యోతికుమార్ నిర్మించిన మినీ గోకులం షెడ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రజల సౌకర్యార్థం మినీ గోకులాలు, సిసి రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పుత్తూరు రూరల్ ప్రధాన కార్యదర్శి ఎ.బాలాజీ, మండల మాజీ అధ్యక్షుడు కరుణ యాదవ్, మాజీ ఎంపిటిసికోటగజపతి,నాయకులుమోహనరాజు,చిన్న,బాలకృష్ణారెడ్డి, మహేష్, హరిగోపాల్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

**పుత్తూరు, జనవరి 12 ప్రభాతవార్త :**



వచ్చే నెల 16వ తేదీన తిరుపతిలోని బైరాగిపట్టెడలో వైఖానస కల్యాణ మండపం (ఆశ్రమం)లో జరుగుతున్న రాష్ట్ర బ్రాహ్మణ వధూవరుల వివాహ, పరిచయ వేదికను బ్రాహ్మణ కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని పుత్తూరు బ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షుడు ఆలూరు రామకృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమైక్య, తిరుపతి జిల్లాలోని బ్రాహ్మణ సేవా సంఘాల సమితి సంయుక్తంగా తిరుపతి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అజయ్‌కుమార్, తిరుపతి బ్రాహ్మణ సమాజం, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, పరిచయ వేదిక కన్వీనర్ వేదం హరిప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఈ పరిచక వేదిక జరుగుతోందని తెలిపారు. ఆదివారం నిర్వాహకులు పుత్తూరుకు వచ్చిన సందర్భంగా పరియక వేదిక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన వధూవరులకు బంగారు భవిష్యత్తు నేర్పించే విధంగా ఈ వేదికను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేదికలో రిజిస్ట్రేషన్ కోసం పుత్తూరు బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చిట్టమూరు రమేష్‌బాబు (9440087623), కె.బాలాజీశర్మ (9866832356), ప్రధాన కార్యదర్శి పి.ఆర్.విజయ్‌కుమార్‌లను సంప్రదించాలని తెలిపారు.

## డిగ్రీ కాలేజీలో యువజన దినోత్సవ వేడుకలు



**పుత్తూరు, జనవరి 12 ప్రభాతవార్త :** స్వామి వివేకానంద దేశానికి అందించిన ఆదర్శాలను ప్రతి ఒక్కరు పాటించాలని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ ఎ.నాగేశ్వరరావు అన్నారు. ప్రతి ఏడాది వివేకానంద స్వామి జయంతి అయిన జనవరి 12వ తేదీన జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఆదివారం కాలేజీ ఆవరణలోని వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ యువత నాయకత్వ లక్షణాలను అలవరుచుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ రఘురామన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పూడి గ్రామంలో సంక్రాంతి సంబరాలు

**తొట్టంబేడు, జనవరి 12 ప్రభాతవార్త :** ప్రతి ఏడాది వలె ఈఏడాది కూడా పూడి గ్రామంలో సంక్రాంతి సంబరాలు ప్రారంభిస్తున్నట్లు నేటి నుంచి ఉన్నత పాఠశాలలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలు వాలీబాల్ పోటీలు చిన్నపిల్లల ఆటలు పోటీలు నిర్వహించబడుతాయని స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి బాలమురళీ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ఉన్న జలగం నరసమ్మ కళావేదిక వద్ద ఆటల్లో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వబడుతుందన్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి త్రినేత్ర నాట్యాలయం ఆధ్వర్యంలో సాంప్రదాయ నృత్య కార్యక్రమాలు ఉంటాయని పూడి గ్రామ కళాకారులతో ఊహాజీవులు అనే సాంఘిక హాస్యనాటిక ప్రదర్శించబడుతుందని ఇందులో పి.మాధవనాయుడు, పి.నరసింహనాయుడు, జె.శ్రీనివాస్ జె.బాలమురళీ, పి.రాధాకృష్ణలు నటిస్తున్నారన్నారు. మరుసటిరోజు 14వతేదీన సాయంత్రం శ్రీకృష్ణమందిరం వద్ద పండరీభజనలు కోలాటాలు, గొబ్బిళ్ళు అన్ని కార్యక్రమాలు ఉన్నాయన్నారు. కార్యక్రమాలనీన్న తెలంగాణా రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ మరియు గుమ్మళ్ళ సృజన మరియు విశ్రాంతం ఐఎఎస్ అధికారి జి.బలరామయ్యల ఆధ్వర్యంలో నిర్వహించనున్నామన్నారు.

## పాడిరైతులకు మినీగోకులం షెడ్లు ఓవరం : ఎంఎల్ఏ



**తొట్టంబేడు, జనవరి 12 ప్రభాతవార్త :** పాడిరైతులు మినీగోకులం షెడ్లు ఓవరం అని ఎంఎల్ఏ బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాడిరైతుల కోసం ప్రవేశపెట్టిన మినీగోకులం పథకంలో చిన్నసింగమాలలో రూ.2.30 లక్షలతో నిర్మించిన షెడ్డును ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయనకు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మండల అధ్యక్షుడు గాలి మురళీనాయుడులు, సర్పంచ్ మాధవిలు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌లు పాడిరైతులు సంక్షేమాన్ని, సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారిని ఎలా ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో మినీ గోకులం షెడ్డు పథకం తీసుకొచ్చారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, మండల అధ్యక్షుడు గాలి మురళీనాయుడు, మాజీ పాలసరఫరా ఛైర్మన్, మాజీ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోను పాడిరైతులకు మినీగోకులాలు ఎంతో ఉపయోగపడుతాయని ఇంకా కావాల్సిన వారు మండల ఎపిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.అనగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ యువత, విద్యార్థుల కోరిక మేరకు ఆటస్థలాన్ని చదును చేయించాలని ఎంపిడిఓకు సూచించారు.ఏర్పేడు మండల నాయకుడు ధనంజయులు నాయుడు ,ఎంపిడిఓ సురేంద్రనాథ్,ఎపిఓ సుజాత, మాజీ సర్పంచ్ మునిరత్నం, గుర్రప్ప, పశువైద్యాధికారులు పాల్గొన్నారు.

## ఎల్ఎన్ గ్రామంలో నూతన వీధి దీపాలు ఏర్పాటు



**తొట్టంబేడు, జనవరి 12 ప్రభాతవార్త :** మండలంలోని లింగమనాయుడుపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఘట్టమనేని వెంకటేశ్వరనాయుడు, పంచాయతీ కార్యదర్శి దీపల ఆధ్వర్యంలో నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ముందుజాగ్రత్తగా మరమ్మతులకు గురైన వాటి స్థానంలో ఆదివారం నూతన వీధిదీపాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు, పారిశుద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి



**శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని అదోగతి పాలు అయ్యేలా చేసిన జగన్‌రెడ్డి పరిపాలనా పాపాల నుంచి ప్రజలను కాపాడి, వారి జీవితాల్లో వెలుగులు నింపుతానని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను సిఎం చంద్రబాబు నిలబెట్టుకుంటున్నారని తెదేపా బిసి విభాగం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తూ వివిధ వర్గాలకు చెందిన రూ.6,700కోట్లు విడుదలకు సిఎం ఆమోదం తెలపడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో డా.యం.ఉమేష్‌రావు, నెమళ్ళూరుబుజ్జి, మునిరాజ యాదవ్, భాస్కర్, రామచంద్రయ్య, లక్ష్మణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోన్‌పే చర్చా కార్యక్రమానికి ఊరందూరు విద్యార్థి



**శ్రీకాళహస్తిరూరల్, జనవరి 12 ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం ప్రధాన మంత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫోన్‌పే చర్చా కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊరందూరుగ్రామం నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి శ్రీకర్ ఎన్నికయ్యారు. జిల్లా నుంచి ఒకే ఒక విద్యార్థి ఎన్నిక కావడం గమనార్హం. ఈపరీక్షా పే చర్చ 14,15,16 తేదీల్లో డిల్లీలో జరగనుంది. ఈకార్యక్రమంలో ప్రధాన మంత్రితో చర్చా కార్యక్రమంలో పాల్గొని పరీక్షలపై విద్యార్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసే కార్యక్రమంలోపాల్గొంటారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు శ్రీనివాసులు కూడా పాల్గొంటారు. విద్యార్థిని ప్రధానోపాధ్యాయు రాలు రాజకుమారి అభినందించడంతో పాటు ఎంఎల్ఏ సతీమణి బొజ్జల రిషితారెడ్డి కూడా విద్యార్థిని మరియు ఉపాధ్యాయున్ని పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూనాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త :**



రాష్ట్ర సాంస్కృతిక శాఖ సారధ్యంలో సంక్రాంతి సంబరాలును పట్టణంలోని కొత్తపేటలో ఉన్న బాలికోన్నత పాఠశాలలో త్రినేత్ర నాట్యాలయం శ్రీకాళహస్తి మరియు వెంకటగిరి, నాయుడుపేట, సూళ్ళూరుపేట, తిరుపతి తదితర ప్రాంతాల నుంచి ఎంతో మంది కళాకారులు విచ్చేసి సంక్రాంతి సంబరాలు ఎంతో దిగ్విజయంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా చిన్నారులకు భాస్కర్‌రెడ్డి, మరియు త్రినేత్ర నాట్యాలయం గురు అయినటువంటి ఏ.సాయిదత్తల ఆధ్వర్యంలో ముగిసింది.

## స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలి



వెంకటగిరి, జనవరి 12 ప్రభాతవార్త : స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రణతి సేవా సంస్థ అధ్యక్షులు సుంకర రవి తెలిపారు. కర్ణకమ్మ వీధిలో ఉన్నటువంటి ఏ.బి.సి స్కూల్ ప్రాంగణము నందు స్వామి వివేకానంద వారి 163వ జయంతి సభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద చిన్న వయసులోనే మరణించినట్లు ఆయన చెప్పినటువంటి సూక్తులు యువతకు ఎంతగానో ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నుంచి విచ్చేసిన పుత్తా ధనంజయులు, సాంస్కృతిక సేవా సమితి నిర్వాహకులు సుంకర రవికుమార్ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ కార్యా వాహ చోరగుడి రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీగా టిడిపి సభ్యత్వ నమోదులు : ఎమ్మెల్యే



వెంకటగిరి, జనవరి 12 ప్రభాతవార్త : నియోజకవర్గంలో భారీగా తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదులు జరిగాయని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో పలువురు టిడిపి నాయకులు జీవిత సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవిత సభ్యత నమోదులో పాటు మామూలు సభ్యత్వ నమోదు కూడా విరివిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యత నమోదు ఉన్నవారు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు బీమా వస్తుందని తెలిపారు. ఇంకా అనేక సంక్షేమ పథకాలను కూడా సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ కార్యకర్తలు నాయకులకు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో భారీగా పార్టీ సభ్యత నమోదులు స్వీకరించినట్లు తెలిపారు.

## వైకాపా మండల పార్టీ అధ్యక్షుడిగా కార్తీక్ రెడ్డి



బాలాయపల్లి, జనవరి 12 ప్రభాతవార్త : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా వెన్నోటి కార్తీక్‌రెడ్డి, చింతల శ్రీనివాస్‌రెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తనపై ఉన్న నమ్మకంతో పదవి రెండోసారి ఇప్పించడంలకు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి పార్టీకి వైభవం తీసుకొచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## స్వామి వివేకానందుని జీవితం అందరికీ ఆదర్శం



కోట, జనవరి 12 ప్రభాతవార్త : పదిమంది యువకులను మాకివ్వండి.. ఈ దేశ స్వరూపాన్నే మార్చేస్తా... ఇది స్వామి వివేకానందుడు అన్న మాట. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరమని ఆ నాడే స్వామి వివేకానందుడు చెప్పారని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో స్వామి వివేకానందుని జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వివేకానందుని చిత్రపటానికి డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఐఐసి ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు విజయకుమార్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు డాక్టర్ చింతా రవీంద్రారెడ్డి, సిహెచ్ విక్రమ్‌కుమార్‌రెడ్డి, ఐఐసి ఇన్‌ఛార్జ్ నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



కోట, జనవరి 12 ప్రభాతవార్త : భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని జిల్లా సిఐటియు కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. ఆదివారం కోటలో భవన నిర్మాణ కార్మిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా ఇసుకను ఇవ్వాలని కోరారు. పక్కా నివాసాలు మంజూరు చేయాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మీజూరు చెంగయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ నాయకులు శ్రీనివాసులు

## సూళ్లూరుపేటలో స్వామి వివేకానంద జయంతి



సూళ్లూరుపేట, జనవరి 12 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు అత్తిరాల కిరణ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని పనిచేస్తే భారతదేశం పురోగతి సాధిస్తుందని తెలిపారు. భారతదేశంలో ఉన్న సంస్కృతిని ప్రపంచ దేశాల్లో చాటి స్వామి వివేకానంద దేశానికి ప్రతిష్ట తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, బిజెపి నేతలు చెన్నకేశవరావు, కోటయ్య గౌడ్, బెజవాడ విజయమ్మ, కందయ్య, సాగర్, వాసు, శివ, దేవేంద్రరెడ్డి, జగదీశ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ





నాయుడుపేట రూరల్, జనవరి 12 ప్రభాతవార్త : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తన తల్లిదండ్రులైన అత్తికాయల సుబ్బరామయ్య, జ్ఞానమ్మల జ్ఞాపకార్థం నాయుడుపేట మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం పట్టణంలోని మేరీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఒక నెలకు సరిపడా నిత్యావసర వస్తువులను, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు సునీత బెన్నీ మాట్లాడుతూ గత 13 ఏళ్లుగా నాయుడుపేట మాజీ వైస్ ఛైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం ప్రతి సంక్రాంతికి వృద్ధులను ఆదుకునేందుకు అనాథాశ్రమంలో నిత్యావసరాలు, దుస్తులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.

## వైసీపీ నూతన అధ్యక్షులకు ఘన సన్మానం



నాయుడుపేట రూరల్, జనవరి 12 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులను నాయుడుపేట వైసీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. నాయుడుపేట మండల వైసీపీ అధ్యక్షులుగా ఒట్టూరు కిషోర్‌యాదవ్, నాయుడుపేట పట్టణ వైసీపీ అధ్యక్షులుగా కలికి మాధవరెడ్డి (కెఎంఆర్), ఓజిలి మండల వైసీపీ అధ్యక్షులుగా పాదర్తి హరినాథ్‌రెడ్డి నియమితులైన సందర్భంగా ఆదివారం పట్టణ సమీపంలోని కెఎంఆర్ కన్వెన్షన్‌లో సన్మానించారు. నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ షబ్బీర్, పాలేటి నాగార్జున, పలువురు వైసీపీ నాయకులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



చిల్లకూరు, జనవరి 12 ప్రభాతవార్త : చిల్లకూరు మండలంలోని చేడిమాల గ్రామంలో రాజినేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో యువత, స్థానికులతో పాటు ట్రస్టు ప్రతినిధులు పాల్గొని రక్తదానం చేశారు. అలాగే సంక్రాంతి పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపకులు రాజినేని శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. వివేకానందుడి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రామయ్య నాయుడు, ట్రస్టు సహ వ్యవస్థాపకులు శిరీష, ట్రస్టు ప్రతినిధులు పిచ్చయ్య నాయుడు, డాక్టర్ హెలెన్ వెంకటేశ్వర్లు నాయుడు, ట్రస్ట్ సభ్యులు బాబు, శ్యాం ప్రసాద్ నాయుడు, భాస్కర్, చంద్రయ్య నాయుడు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామోత్సవంలో గొడవ చేసే వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి

**గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



గూడూరు, జనవరి 12 ప్రభాతవార్త : గూడూరు గ్రామ దేవత శ్రీ తాళమ్మ అమ్మవారి గ్రామోత్సవంలో మద్యం సేవించి గలాటా చేసే వారిపై చట్ట ప్రకారం అధికారులు చర్యలు తీసుకోవాలని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ సూచించారు. గూడూరు పట్టణం పంబలేరు వాగు సమీపంలో వెలసియున్న గూడూరు గ్రామ దేవత శ్రీ తాళమ్మ అమ్మవారి దేవస్థానంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. సంక్రాంతి పండుగలో భాగంగా శ్రీ తాళమ్మ అమ్మవారి గ్రామోత్సవం భోగి పండుగ ముందు రోజు సాయంత్రం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం అమ్మవారి బ్రహ్మోత్సవం నిర్వహించనున్న సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ అమ్మవారి గ్రామోత్సవం ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. శ్రీ తాళమ్మ అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా జరిగే విధంగా పట్టణ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## డిప్యూటీ సిఎంతో వేణుగోపాల్‌రెడ్డి భేటీ



పుంగనూరు, జనవరి 12 ప్రభాతవార్త : ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌తో పుంగనూరు జనసేన నాయకుడు వేణుగోపాల్ రెడ్డి ఆదివారం ఉదయం విజయవాడలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో భేటీ అయ్యారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధితో పాటు, ఇటీవలకాలంలో తెలిపిన పర్యటనలను ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన పార్టీ ఉన్నత కోసం చేపడుతున్న కార్యక్రమాలు నాయన వివరించారు. ఇదే సందర్భంలో పుంగనూరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గురించి ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందజేశారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలను ప్రజలకు అందేలా చూడాలని, నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తున్నందుకు తీసుకుంటున్న చర్యలను అభినందించారు.

వేణుగోపాల్‌రెడ్డి వెంట నియోజకవర్గ జనసేన నాయకులు శివ కుమార్‌రెడ్డి, విరూపాక్ష, చిన్నా రాయల్, నరేంద్రరెడ్డి, నారాయణరెడ్డి, నరేష్ రాయల్, చైతన్య రాయల్, నాగభూషణం, రెడ్డెప్పరెడ్డి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాళ్లపల్లెలో... గిత్తల ఆట



వెదురుకుప్పం, జనవరి 12 ప్రభాతవార్త : మండలంలోని పెరుమాళ్ళ పల్లెలో ముందు గానే గిత్తల ఆట మొద లైయింది.... సంక్రాంతి పండుగ పురస్కరించుకుని నిర్వహించే జల్లికట్టు పందెలను ఆదివారం నాడే మొదలు పెట్టడంతో యువకులు రెట్టించిన ఉత్సహంతో గిత్తలతో పోటీకి దిగడంతో ఆట మొదలైయింది, ఈ ఏడాది భోగి పండుగకు ముందుగానే మండలంలోని పెరుమాళ్ళపల్లెలో పశువుల పోటీలు నిర్వహించడంతో గ్రామంకు పెద్ద సంఖ్యలో జనం తరలిరావడంతో సంక్రాంతి శోభ సంతరించుకంది. అల్లె కుస్తీకి సిద్ధమైన యువకులు ఉత్సహంతో ఊలలు, కేరింతలతో పౌరుషంతో పోటీలకు దిగడంతో గ్రామస్థులు గిత్తలను వదలి పెట్టారు. రెంటించిన పౌరుషంతో గిత్తలు జనంను చీల్చుకుంటు దప్పుల దరువులు మధ్య పరుగులు తీశాయి. యువకులు పట్టుజారకుండా గిత్తలను పట్టుకోవడంకు ప్రయత్నాలు చేశారు. చుట్టప్రక్కాల మండలాలు, తిరుపతి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పోటీలు తిలకించడంకు జనం రావడంతో పల్లెకు సంక్రాంతి శోభసంతరించుకుంది.

## పిల్లలకు ఉరివేసి, తల్లి ఆత్మహత్యాయత్నం!

సదుం, జనవరి 12 ప్రభాతవార్త : అత్త మీద కోపంతో, కోడలు తన ఇద్దరు ఆడపిల్లలను ఉరివేసి చంపి తను ఆత్మహత్య ప్రయత్నించిన సంఘటన మండల కేంద్రమైన సదుంలో ఆదివారం జరిగింది. ఎస్సై షేకావలి వివరాల మేరకు సదుం టౌన్‌లోని మసీదువీధిలో నివాసం ఉంటున్న షేక్ కరిష్మా అత్త గుహర్‌జాన్ ఇరువురు సాయంత్రం మాట మాటా ఆరుచుకున్నారని, దీనిపై షేక్ కరిష్మా తన పిల్లలు షేక్ సిర్జా (2) షేక్ జరా ఫాతిమాలను (1) ఇంటిలోని మిద్దిపైకి తీసుకువెళ్ళి రూములోపల నుంచి గడిపెట్టుకొని ఎలక్ట్రిక్ వైరుతో ఇద్దరు పిల్లలకు ఉరివేసిందన్నారు. తర్వాత ఆమె కూడా ఉరి వేసుకోవడానికి ప్రయత్నించిందని, వెంటనే స్థానికులు గమనించి తలుపులు పగలగొట్టి ముగ్గురిని ప్రభుత్వఆసుపత్రికి తరలించారని వివరించారు. అప్పటికే ఇద్దరు పిల్లలు చనిపోయారని, తలి కరిష్మాకు గొంతు వద్ద గాయమైందన్నారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వివేకానందుడి అడుగు జాడల్లో నడవాలి



కుప్పం, జనవరి 12 ప్రభాతవార్త : యువత స్వామి వివేకానందుడి అడుగు జాడల్లో నడవాల్సిన అవసరం ఉందని కుప్పం జనసేన సమన్వయకర్త నరేష్ కోరారు. ఆదివారం జాతీయ యువజన దినోత్సవాన్ని స్థానిక జనసేన కార్యాల యంలో నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 14న పిఠాపురంలో జరిగే పార్టీ ప్లీనరీ సమావేశానికి సన్నాహాలు, కార్యకర్తల హాజరు తదితరాలపై చర్చించారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. కార్యక్రమంలో గుడుపల్లె అధ్యక్షుడు అమీర్, శా ంతిపురం అధ్యక్షుడు కిషోర్, నేతలు నవీన్, పవన్ మహేష్, జిల్లా కమిటీ సభ్యులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## తడుకుపేట ఘర్షణపై విచారణ జరిపించండి

**-ఎస్పీకి విజయ్‌బాబు వినతి**



పుత్తూరు, జనవరి 12 ప్రభాతవార్త : నగరి రూరల్ మండల పరిధిలోని తడుకుపేట పంచాయతీలో ఇటీవల జరిగిన ఘర్షణలపై పారదర్శకమైన విచారణ జరిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు చిత్తూరు ఎస్పీ మణికంతకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన నాయకులు, కార్య కర్తలు ఘర్షణలో తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ఈ సంఘటనలో పోలీస్ విచారణ పారదర్శకంగా జరగలేదని భావిస్తున్నానని తెలిపారు. ఇరు వర్గాలపైన హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారని తెలిపారు. దురదృష్టకరమైన ఈ సంఘటనపై పారదర్శకమైన పునర్విచారణ జరిపి నిజమైన దోషులను శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీని కోరారు.

## త్వరలో రెండు మండపాలు, ఒక ఆలయం కుంబాభిషేకం : ఇఓ



శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో వచ్చేనెల 21 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని ఇందుకు పూర్తి అయిన మండపాలు, దేవాలయాల కుంబాభిషేకం ఈ నెల 20 నిర్వహించుటకు ఆలయ అర్చకులు సూచించారని ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి ఆదివారం వివరించారు. తాను బాధ్యతలు చేపట్టిన తరువాత అనుబంధ ఆలయాల నిర్మాణం వివిధ దశల్లో ఉండేదన్నారు. అయితే ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇఇ మురళీధర్‌రెడ్డి చొరవ చూపి కాంట్రాక్టర్లను చైతన్య వంతుల్ని చేసి పనులు పూర్తి చేయించారని వివరించారు. ఈ మండపం నిర్మాణం పూర్తి అయ్యిందని దానిని ఈనెల 20న కుంబాభిషేకం నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. కాగా శ్రీకాళహస్తీశ్వరుని అనుబంధమైన హర హర తీర్థంలో పురాతన కాలం నాటి స్వామి అమ్మవార్ల ఆలయాలను రూ.50లక్షలతో జీర్ణోద్ధారణ గావించారని వాటి కుంబాభిషేకం కూడా నిర్వహించుటకు ఆలయ అర్చకులు వివరించారు. వెంటనే ఏర్పాటుకు ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించామన్నారు. కైలాసగిరులతో పాటు పట్టణంలో పురాతన కట్టడాల స్థానంలో కొత్త మండపాలను నిర్మించామన్నారు.

# గూడూరు డివిజన్

## ఘనంగా ప్రగతి సేవా సంస్థ వార్షికోత్సవ వేడుకలు



గూడూరు, జనవరి 12 ప్రభాతవార్త : ప్రగతి సేవా సంస్థ గూడూరు ఆధ్వర్యంలో ఆదివారం సంస్థ 5వ వార్షికోత్సవం సనత్ నగర్‌లోని శ్రీ చైతన్య స్కూలు ఆడిటోరియం నందు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా. పాశం సునీల్ కుమార్ పాల్గొని వార్షికోత్సవ కేకును కట్ చేసి అనంతరం సంక్రాంతి పండుగ వాతావరణంలో మహిళలకు ముగ్గులు పోటీలులో గెలుపొందిన మొదటి 10 మందికి బహుమతులు అందించారు. మహిళలందరికీ బహుమతులు అందజేశారు. విశిష్ట అతిథులు, జడ్జిలుగా మాజీ ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ స్నేహలత రెడ్డి కేవీ హాస్పిటల్ డాక్టర్ కీర్తి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ దిగ్విజయంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆరు సంవత్స అడుగుపెడుతున్న శుభ సందర్భంగా సంస్థకు తన నెల జీతంలో లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించడం జరిగింది. అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ స్థాపించిన నాటి నుండి నేటి వరకు వెనుదండగా ఉండి మమ్మల్ని ముందుకు నడుపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్‌కి, మాకు సహకరించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు బండి ధనుంజయ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ యమహా సుబ్రహ్మణ్యం, ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ప్రగతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘంచే కార్మికులకు దుస్తులు పంపిణీ



గూడూరు, జనవరి 12 ప్రభాతవార్త : సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధూర్జటి నగర్ నందు సంక్రాంతిని దృష్టిలో పెట్టుకుని కీర్తిశేషులు గిద్దలూరు సులోచనమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు గిద్దలూరు రాధాకృష్ణారెడ్డి ఆర్థిక సహకారంతో వందమంది పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రములు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన సుమతి రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నిత్యం, తెల్లవారకముందే రోడ్లను, మురికి కాలువలను శుభ్రం చేస్తూ ఎంతో కష్టపడుతుం టారని, వారు శుభ్రం చేయకపోతే ప్రజలు అనారోగ్య పాలవుతారని, వారి కష్టాన్ని గుర్తించి గిద్దలూరు రాధా కృష్ణారెడ్డి వారికి నూతన వస్త్రములు ఇచ్చి, మంచి భోజనం పెట్టి పంపినందుకు వారిని అభినందిస్తున్నానని అన్నారు. ముఖ్య అతిథి చేవూరు విజయ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం కేవలం రెడ్లకే గాక అన్ని వర్గాలకు సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. నిర్వాహకులు రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ మా తల్లి సులోచనమ్మ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం తలపెట్టానని, దానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు శ్రీకిరెడ్డి మధురెడ్డి, ప్రధాన కార్యదర్శి పేట వెంకటకృష్ణారెడ్డి, సంఘ ఉపాధ్యక్షులు బత్తల సుబ్బారెడ్డి, దశరథ రామిరెడ్డి, కొత్తపల్లి సనత్ కుమార్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, మండి శ్రీనివాసులరెడ్డి, కలికి జనార్ధన్‌రెడ్డి, ఆమంచర్ల భాస్కర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రజేంద్రరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, పులగం సురేష్‌రెడ్డి, వాసిరెడ్డి హరికృష్ణరెడ్డి, దేవరం రవీందర్‌రెడ్డి, ఉదయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ టీ షర్ట్‌లు ఆవిష్కరించిన శాసనసభ్యులు





గూడూరు, జనవరి 12 ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని సనత్ నగర్ నందు శ్రీ చైతన్య స్కూల్ ఆవరణలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే క్రికెట్ టోర్నమెంట్ టీ షర్టు డాక్టర్ పాశం సునీల్ కుమార్‌చే ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈనెల జనవరి 16,17,18 తేదిలలో జరుగు క్రికెట్ టోర్నమెంట్ టీ షర్ట్ ఆవిష్కరించడం ఎంతో శుభ పరిణయం అని తెలియజేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి సంబరాల్లో భాగంగా పని ఒత్తిడిలకు లోనై ఉన్న ఉద్యోగస్తులకు ఆటవిడుపు కోసం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. గూడూరు డివిజన్లో ఉన్న రెవెన్యూ, పోలీస్, ఎలక్ట్రికల్, మున్సిపల్, డాక్టర్స్, లాయర్స్, ఆర్టీవో, ఎంపీడీవో, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా అండ్ వాకర్స్ టీం ఈ టోర్నమెంట్ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో అన్ని టీంల కెప్టెన్ లు పాల్గొన్నారు.

## సిఎంకు భానుప్రకాశ్ స్వాగతం



పుత్తూరు, జనవరి 12 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆదివారం నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ ఘన స్వాగతం పలికారు. సంక్రాంతి సందర్భంగా చంద్రబాబునాయుడు కుటుంబ సమేతంగా చంద్రగిరి నియోజకవర్గం నారా వారి పల్లెకు విచ్చేయడంలో భాగంగా రేణిగుంట విమానాశ్రయంలో భాను ముఖ్యమంత్రిని కలిసి స్వాగతం పలికారు.

## పార్కింగ్ లేకుండా షాపింగ్ మాల్స్!

**-సామాన్య ప్రజల తిప్పలు-పోలీసులకు ముచ్చెమటలు**



శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని నాలుగు మాడావీధులు వాణిజ్య, లాడ్జిల సముదాయాలుగా ఉన్నాయి. తేరువీధిలో లాడ్జిల వ్యాపారం సాగుతుండగా నెహ్రూ వీధిలో బట్టల షాపులు, చెప్పుల షాపులు, నగరివీధి, బజారువీధుల్లో బంగారు నగల షాపులు ఉన్నాయి. అయితే ఇటీవల నెహ్రూ వీధిలో ఓ నూతన బట్టల షాపు షాపింగ్‌మాల్‌గా ప్రారంభించారు. పట్టణంలో ఏ దుకాణానికి కాని పార్కింగ్ సదుపాయం లేదు. అయితే భవననిర్మాణాల సమయంలో ఇటు మున్సిపాలిటి అటు తుడా పట్టణప్రణాళికా విభాగం అధికారులు కళ్ళు మూసుకొని అనుమతు లిస్తున్నారు. దాంతో పరిస్థితి ఆగమ్య గోచరంగా మారుతుంది. నాలుగు రోజులుగా నెహ్రూవీధిలో కొత్త దుకాణం ప్రారంభించటంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు, ముఖ్యంగా మహిళలు పోలోమని వచ్చారు. దాంతో ద్విచక్ర వాహనాలతో ఈ ప్రాంతం నిండింది. వన్‌వే పార్కింగ్ కావటంతో వాహనాలన్నీ అక్కడ ఒక దాని వెనుక ఒకటి పార్కింగ్‌చేసారు. దాంతో రోడ్డు కడ్డంగా ఏర్పాటు చేయడంతో, రాకపోకలకు అంతరాయం కల్గుతుంది. శ్రీకాళహస్తిలోని నెహ్రూవీధిలో నాలుగు రోజులుగా పోలీసులు పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా మారింది. బహుళ అంతస్థుల భవనాలకు అనుమతించే సమయంలో ప్రణాళికా విభాగం గుడ్డిగా అనుమతించక పార్కింగ్ ఉందా? లేదా? పరిశీలించి అనుమతించాలని కోరుతున్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కందారపు మురళి**



వెంకటగిరి, జనవరి 12 ప్రభాతవార్త: మున్సిపల్ కార్మికుల డిమాండ్ పరిష్కరించే వరకు పోరాటం ఆగదని సిఐటియు జిల్లా కార్యదర్శి మురళి హెచ్చరించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం 8వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శ్రీధర్, అలాగే శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు కార్మికుల పట్ల బాధ్యతా రాహిత్యంతో పనిచేస్తున్నారు అని అన్నారు. బూతులు మాట్లాడిన కమిషనర్ వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా గత పది సంవత్సరముల నుండి ఇక్కడే తిష్ట వేసి విధులు నిర్వహిస్తున్న రామారావును వెంటనే బదిలీ చేయాలని చేసేంతవరకు పోరాటం మారదని అన్నారు. సమస్యల పరిష్కారం గురించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆగదని జిల్లా స్థాయిలో ఉద్యమం చేపడుతామని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ గత ఎనిమిది రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు నిరసన దీక్షలు చేస్తుంటే చైర్పర్సన్ గాని ఎమ్మెల్యే గాని పట్టించుకోకపోవడం సమస్యలు పరిష్కారం చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. జీతాలైన ఇవ్వాలి లేదంటే పండక్కి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దొరబాబు మున్సిపల్ యూనియన్ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.